

అశ్వారావుపేటకు సరిహద్దున ఉన్న ఏలూరు జిల్లా కామయ్యపాలెంలో కోడిపందెం

కోడి పందేలకు ఫిదా

- ఏపీ సరిహద్దుల్లో మూడు రోజులపాటు జోరుగా సాగిన కోడిపందేలు
- ఉమ్మడి జిల్లా నుంచి పెద్దసంఖ్యలో తరలివెళ్లిన పందెంరాయుళ్లు
- ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు వాహనాల బారులు
- రేయింబవళ్లు సాగిన పందేలు.. చేతులు మారిన కోట్ల రూపాయలు
- అదనంగా పేకాట, గుండాట, కోతముక్క జూదాలు..
- ఏరులై పారిన మద్యం... పసందైన వంటకాల జోరు..
- ఈసారి పందేలలో మహిళలు సైతం..

సత్తుపల్లి రూరల్/అశ్వారావుపేట, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సంబరాల వేళ ఏపీలో కోడిపందేలు జూలు విదిల్చాయి. మూడు రోజులపాటు పలు ప్రాంతాల్లో రాత్రింబవళ్లు జాతరలా సాగిన పందేలలో కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు మండలాలకు ఏపీ ప్రాంతాలు సరిహద్దున ఉండటంతో కోడిపందేల ప్రభావంతో పాటు.. అందుకు సంబంధించిన సందడి ఇక్కడా కనిపించింది. సరిహద్దు గ్రామాల్లో ఏర్పాటుచేసిన పందేలలో పాల్గొనేందుకు, వాటిని సరదాగా చూసేందుకు సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి, తల్లాడ, దమ్మపేట, అశ్వారావుపేట తదితర మండలాల నుంచి పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఈసారి గతేడాది కంటే ఎక్కువగా బిరులు ఏర్పాటు చేయడంతో పందెం రాయుళ్లు కోడిపుంజులతో ఉత్సాహంగా తరలివెళ్లారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో కోడిపందేలు చాలాచోట్ల కొనసాగాయి. కోళ్ల కాళ్లకు కత్తులు కట్టి పందేలు ఆడకూడదని ఎంత హెచ్చరించినా.. ఆ హెచ్చరికలను తుంగలో తొక్కి రక్తపాతాన్ని సృష్టించారని చెబుతున్నారు. ఒక్కో పందెం లక్షల్లోనే జరిగినట్టు (మిగతా 6వ పేజీలో)

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపికకు రంగం సిద్ధమైంది. అనర్హులకు ప్రభుత్వ పథకాలు అందిస్తే కలెక్టర్ స్థాయినుంచి కిందిస్థాయి వరకు చర్యలు ఉంటాయని ఇటీవల సమీక్ష సమావేశంలో మంత్రులు హెచ్చరించిన నేపథ్యంలో లబ్దిదారుల ఎంపిక అధికారులకు కత్తిమీద సాములా మారింది. 26వ తేదీ నుంచి అమలు చేయబోతున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, తెల్లకార్డుల పంపిణీ పథకాలు.. అర్హులకు మాత్రమే అందాలని ఇటీవల ఉమ్మడి జిల్లాలోని అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు అధికారులకు దిశా నిర్దేశం చేశారు.



ఎంపిక పర్వం..

- నేటినుంచి 'సంక్షేమ' లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ
- క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించనున్న బృందాలు
- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీపై కసరత్తు
- 21నుంచి 24వరకు గ్రామసభలు
- ఎంపిక ప్రక్రియలో ఇందిరమ్మ కమిటీలకు భాగస్వామ్యం
- అనర్హులను ఎంపిక చేస్తే చర్యలు తప్పవని మంత్రుల హెచ్చరిక
- అధికారులకు కత్తిమీద సాములా లబ్దిదారుల ఎంపిక బాధ్యత

సర్వే సవాల్

ఖమ్మం జనవరి 15(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నాలుగు పథకాలు అమలు చేయబోతున్న నేపథ్యంలో ఇరు జిల్లాల కలెక్టర్లు ముజమ్మిల్‌ఖాన్, జితేష్ వి పాటిల్ జిల్లాలో క్షేత్ర స్థాయి సర్వేలకు కార్యాచరణ రూపొందించారు. అందులో భాగంగా గురువారం నుంచి 20వ తేదీ వరకు గ్రామస్థాయిలో పంచాయతీ, రెవెన్యూ, అగ్రికల్చర్, హౌసింగ్ బృందాలు, అధికారులు, ఉద్యోగుల బృందాలు సర్వే నిర్వహించనున్నాయి. 21నుంచి 24వరకు గ్రామసభలు నిర్వహించి గ్రామసభల్లో లబ్దిదారుల జాబితాలను ప్రకటించటం, 26న రిపబ్లిక్ డే సందర్భంగా లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించటం జరుగుతుంది.

రైతు భరోసా ఇలా..

గతంలోని రైతుబంధుకు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా పథకాన్ని అమలు చేయబోతోంది. ఈ పథకంలో భాగంగా ఏడాదికి ఎకరాకు రూ.12వేలు సాగు సాయం అందించాలని నిర్ణయించింది. వానాకాలం రూ.6వేలు, యాసంగికి రూ.6వేలు అందించనున్నారు. ఖమ్మం జిల్లా పరిధిలో 3,42,803 రైతులుండగా 7,40,615 ఎకరాల భూమి ఉన్నట్టు గుర్తించారు. గతంలో వీటికి రైతుభరోసా అందించారు. ఈ రైతులను ఐదు కేటగిరీలుగా గుర్తించింది. అయితే గతంలో ధరణి పాస్‌పుస్తకాల ఆధారంగా నేరుగా రైతుల ఖాతాల్లో ఏడాదిలో ఎకరానికి రూ.10వేలు వేశారు. ఇప్పుడు గ్రామాల్లో సాగు యోగ్యత ఉన్న భూమికి మాత్రమే రైతుభరోసా అందించనున్నారు. గతంలో ధరణి కింద కొండలు గుట్టలు, ప్రభుత్వ అవసరాలకు భూసేకరణ చేసిన భూములు, రియల్ ఎస్టేట్‌గా మారిన ప్రైవేటు భూములకు సైతం రైతుబంధు అందింది. ఇప్పుడు గ్రామస్థాయిలో సర్వే బృందాలు సాగులో లేని భూములను, పట్టా ఉండి భూమిలేని వాటిని గుర్తించాల్సి ఉంటుంది. దాంతో 10 నుంచి 15 శాతం భూములకు రైతుభరోసా వచ్చే అవకాశం ఉండదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,84,014 మంది రైతులు ఉండగా, 5,09,966.82 ఎకరాలకు గతంలో రైతుబంధు ఇచ్చారు. ఇక్కడ కూడా చాలా భూములు రియల్ వెంచర్లుగా మారాయి. రోడ్లు, పరిశ్రమల నిర్మాణం కోసం భూసేకరణలోకి వెళ్లి పోయాయి. వీటికి కూడా ఈసారి రైతుభరోసా తొలగించనున్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా..

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డు ఉండి, ఏడాదిలో 20 రోజులు ఉపాధి పనులకు వెళ్లిన భూమిలేని వ్యవసాయ కూలీలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. కుటుంబంలో ఒకరికి మాత్రమే ఏడాదికి రూ.12వేలు రెండు విడతలుగా ఇస్తారు. ఖమ్మం జిల్లా పరిధిలో 3,06,404 మంది కూలీలకు జాబ్‌కార్డులు ఉండగా 1,73,421 మంది ఉపాధి పనులకు హాజరవుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,19,006 జాబ్‌కార్డులు ఉండగా 1,35,946మంది ఉపాధి పనులకు హాజరవుతున్నారు. ఇందులో 2,28,269 జాబ్‌కార్డులకు సంబంధించిన కూలీలు పనులు నిర్వహించారు. వీరిలో అర్హులను గుర్తించాల్సి ఉంది. డీఆర్‌డీఏకు సంబంధించిన మండల, గ్రామస్థాయి బృందం అర్హులను గుర్తించే పనుల్లో ఉంది.

అర్హులకు రేషన్ కార్డులు..

దశాబ్ద కాలం తరువాత పేదలకు ప్రభుత్వం రేషన్ కార్డులను అందించబోతోంది. ఎన్నోఏళ్లుగా ఎంతో మంది రేషన్‌కార్డుల (మిగతా 6వ పేజీలో)



తగలబడుతున్న పత్తి బస్తాలు

వ్యవసాయ మార్కెట్‌లో అగ్ని ప్రమాదం

- సుమారు 400 బస్తాల ఆహుతి
- రూ.14 లక్షల వరకు నష్టం
- షార్ట్ సర్క్యూటే కారణమని అనుమానాలు
- ఫైరింజన్ లేని మార్కెట్

ఖమ్మం మార్కెట్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. షెడ్లలో నిల్వ ఉంచిన ఇద్దరు వ్యాపారులకు చెందిన సుమారు 400 పత్తి బస్తాలు అగ్నికి ఆహుతయ్యాయి. సదరు వ్యాపారికి (మిగతా 6వ పేజీలో)

స్వగ్రామంలో తుమ్మల సందడి

సంక్రాంతి వేళ గ్రామస్థులతో ఆత్మీయంగా మాటామంతీ



గండుగులపల్లిలో పలువురిని పలకరిస్తూ... 6

ఎన్టీఆర్ వ్యక్తి కాదు.. సామూహిక శక్తి

- తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు
- టీడీపీ అధికార ప్రతినిధి, టీటీడీ సభ్యుడు నర్సిరెడ్డి
- కాకర్ల గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



కాకర్లలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నర్సిరెడ్డి తదితరులు 6

భద్రాద్రిలో భక్తజన సందోహం

- ఆరు రోజుల్లో రూ.45 లక్షల ఆదాయం
- స్వామివారిని దర్శించుకున్న అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్
- వైభవంగా సాగిన రథ సేవ 6

20న ఏఏఐ బృందం రాక

- కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై సర్వే
- రామవరం గరీబ్‌పేట ప్రాంతంలో 950 ఎకరాలు సిద్ధం
- ఏర్పాట్లు చేస్తున్న అధికార యంత్రాంగం 7

శవమై తేలిన సంజయ్...

- రెండు రోజుల క్రితం అర్ధరాత్రి నగరంలో అదృశ్యం
- దుండగులు ఓ యువతిని చంపారని, తననూ చంపుతున్నారని వాయిస్ మెసేజ్
- గాలింపులు చేస్తుండగానే.. సాగర్ కాలువలో విగతజీవిగా లభ్యం
- మృతదేహంతో రోడ్డుపై కుటుంబ సభ్యుల ధర్నా
- ఎలా మృతిచెందాడనే దానిపై లభ్యంకాని క్లూ
- హత్య, ఆత్మహత్య కోణంలో పోలీసుల దర్యాప్తు



సంజయ్ (ఫైల్)



సంజయ్ మృతదేహం



ధర్నా నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులు, స్థానికులు

ఖమ్మం రూరల్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం ఖమ్మం నగర శివారులో అదృశ్యమైన యువకుడు.. చివరకు శవమై కనిపించాడు. అతడి మృతదేహం మంగళవారం సాగర్ కాలువలో లభ్యమైంది. అయితే అతడి మృతి వెనుక ఉన్న మిస్టరీ మాత్రం వీడలేదు. ఈ సంఘటన నగరంలో తీవ్ర సంచలనం సృష్టించగా, బాధిత కుటుంబం కన్నీరు మున్నీరవుతోంది.

ఖమ్మంరూరల్ మండలం పోలేపల్లి పరిధిలోని రాజీవ్ గృహకల్ప ప్రాంతానికి చెందిన పందెపు హనుమంతరావు, మమత దంపతులకు జ్ఞానసాయి, సంజయ్‌కుమార్ (22) అనే ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు జ్ఞానసాయి హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న కుమారుడు సంజయ్‌కుమార్ కూడా అన్న వద్దనే ఉండి చదువుకుంటున్నాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా సంజయ్‌కుమార్ గత ఆదివారం హైదరాబాద్ నుంచి ఖమ్మం వచ్చాడు. అదేరోజు అర్ధరాత్రి (తెల్లవారితే సోమవారం) అతడి అన్న జ్ఞానసాయి కూడా హైదరాబాద్ నుంచి ఖమ్మం వస్తుండడంతో అతడిని రిసీవ్ చేసుకునేందుకు ఖమ్మం బస్టాండ్‌కు వెళుతున్నానని ఇంట్లో చెప్పి ఆదివారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో బైక్‌పై బయటికి వెళ్లాడు. కొంతసేపటి తరువాత తనను ఓ ఆటో ఢీకొట్టిందని తండ్రి హనుమంతరావుకి ఫోన్ చేసి చెప్పాడు. అనంతరం మరికొంత సమయానికి సాగర్ కాల్వకట్టపై ఆటోలో ఓ అమ్మాయిని చంపారని, తనను కూడా చంపుతున్నారని అన్న జ్ఞానసాయి ఫోన్‌కు వాయిస్ మెసేజ్ పంపించాడు. ఆ తరువాత సంజయ్ ఫోన్ స్విచ్‌ఆఫ్ అయింది. దీంతో కుటుంబ సభ్యులు, కాలనీ యువకులు మున్నేరు, సాగర్ కాలువ కట్టపైకి వెళ్లి గాలించగా సంజయ్‌కుమార్ బైక్ కనిపించింది. కానీ అతడు కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

సాగర్ కాల్వలో మృతదేహం

ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత సంజయ్‌కుమార్ అదృశ్యం కాగా, (మిగతా 6వ పేజీలో)





అశ్వారావుపేటకు సరిహద్దున ఉన్న ఏలూరు జిల్లా కామయ్యపాలెంలో కోడిపందెం

కోడి పందేలకు ఫిదా

- ఏపీ సరిహద్దుల్లో మూడు రోజులపాటు జోరుగా సాగిన కోడిపందేలు
- ఉమ్మడి జిల్లా నుంచి పెద్దసంఖ్యలో తరలివెళ్లిన పందెంరాయుళ్లు
- ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు వాహనాల బారులు
- రేయింబవళ్లు సాగిన పందేలు.. చేతులు మారిన కోట్ల రూపాయలు
- అదనంగా పేకాట, గుండాట, కోతముక్క జూదాలు..
- ఏరులై పారిన మద్యం... పసందైన వంటకాల జోరు..
- ఈసారి పందేలలో మహిళలు సైతం..

సత్తుపల్లి రూరల్/అశ్వారావుపేట, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సంబరాల వేళ ఏపీలో కోడిపందేలు జూలు విదిల్చాయి. మూడు రోజులపాటు పలు ప్రాంతాల్లో రాత్రింబవళ్లు జాతరలా సాగిన పందేలలో కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు మండలాలకు ఏపీ ప్రాంతాలు సరిహద్దున ఉండటంతో కోడిపందేల ప్రభావంతో పాటు.. అందుకు సంబంధించిన సందడి ఇక్కడా కనిపించింది. సరిహద్దు గ్రామాల్లో ఏర్పాటుచేసిన పందేలలో పాల్గొనేందుకు, వాటిని సరదాగా చూసేందుకు సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి, తల్లాడ, దమ్మపేట, అశ్వారావుపేట తదితర మండలాల నుంచి పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఈసారి గతేడాది కంటే ఎక్కువగా బిరులు ఏర్పాటు చేయడంతో పందెం రాయుళ్లు కోడిపుంజులతో ఉత్సాహంగా తరలివెళ్లారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో కోడిపందేలు చాలాచోట్ల కొనసాగాయి. కోళ్ల కాళ్లకు కత్తులు కట్టి పందేలు ఆడకూడదని ఎంత హెచ్చరించినా.. ఆ హెచ్చరికలను తుంగలో తొక్కి రక్తపాతాన్ని సృష్టించారని చెబుతున్నారు. ఒక్కో పందెం లక్షల్లోనే జరిగినట్లు (మిగతా 6వ పేజీలో)

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు రంగం సిద్ధమైంది. అనర్హులకు ప్రభుత్వ పథకాలు అందిస్తే కలెక్టర్ స్థాయినుంచి కిందిస్థాయి వరకు చర్యలు ఉంటాయని ఇటీవల సమీక్ష సమావేశంలో మంత్రులు హెచ్చరించిన నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపిక అధికారులకు కత్తిమీద సాములా మారింది. 26వ తేదీ నుంచి అమలు చేయబోతున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, తెల్లకార్డుల పంపిణీ పథకాలు.. అర్హులకు మాత్రమే అందాలని ఇటీవల ఉమ్మడి జిల్లాలోని అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఎంపిక పర్వం..



- నేటినుంచి 'సంక్షేమ' లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ
- క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించనున్న బృందాలు
- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీపై కసరత్తు
- 21నుంచి 24వరకు గ్రామసభలు
- ఎంపిక ప్రక్రియలో ఇందిరమ్మ కమిటీలకు భాగస్వామ్యం
- అనర్హులను ఎంపిక చేస్తే చర్యలు తప్పవని మంత్రుల హెచ్చరిక
- అధికారులకు కత్తిమీద సాములా లబ్ధిదారుల ఎంపిక బాధ్యత

సర్వే సవాల్

ఖమ్మం జనవరి 15(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నాలుగు పథకాలు అమలు చేయబోతున్న నేపథ్యంలో ఇరు జిల్లాల కలెక్టర్లు ముజమ్మిల్‌ఖాన్, జితేష్ వి పాటిల్ జిల్లాలో క్షేత్ర స్థాయి సర్వేలకు కార్యాచరణ రూపొందించారు. అందులో భాగంగా గురువారం నుంచి 20వ తేదీ వరకు గ్రామస్థాయిలో పంచాయతీ, రెవెన్యూ, అగ్రికల్చర్, హౌసింగ్ బృందాలు, అధికారులు, ఉద్యోగుల బృందాలు సర్వే నిర్వహించనున్నాయి. 21నుంచి 24వరకు గ్రామసభలు నిర్వహించి గ్రామసభల్లో లబ్ధిదారుల జాబితాలను ప్రకటించటం, 26న రిపబ్లిక్ డే సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించటం జరుగుతుంది.

రైతు భరోసా ఇలా..

గతంలోని రైతుబంధుకు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా పథకాన్ని అమలు చేయబోతోంది. ఈ పథకంలో భాగంగా ఏడాదికి ఎకరాకు రూ.12వేలు సాగు సాయం అందించాలని నిర్ణయించింది. వానాకాలం రూ.6వేలు, యాసంగికి రూ.6వేలు అందించనున్నారు. ఖమ్మం జిల్లా పరిధిలో 3,42,803 రైతులుండగా 7,40,615 ఎకరాల భూమి ఉన్నట్టు గుర్తించారు. గతంలో వీటికి రైతుభరోసా అందించారు. ఈ రైతులను ఐదు కేటగిరీలుగా గుర్తించింది. అయితే గతంలో ధరణి పాస్‌పుస్తకాల ఆధారంగా నేరుగా రైతుల ఖాతాల్లో ఏడాదిలో ఎకరానికి రూ.10వేలు వేశారు. ఇప్పుడు గ్రామాల్లో సాగు యోగ్యత ఉన్న భూమికి మాత్రమే రైతుభరోసా అందించనున్నారు. గతంలో ధరణి కింద కొండలు గుట్టలు, ప్రభుత్వ అవసరాలకు భూసేకరణ చేసిన భూములు, రియల్ ఎస్టేట్‌గా మారిన ప్రైవేటు భూములకు సైతం రైతుబంధు అందింది. ఇప్పుడు గ్రామస్థాయిలో సర్వే బృందాలు సాగులో లేని భూములను, పట్టా ఉండి భూమిలేని వాటిని గుర్తించాల్సి ఉంటుంది. దాంతో 10 నుంచి 15 శాతం భూములకు రైతుభరోసా వచ్చే అవకాశం ఉండదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,84,014 మంది రైతులు ఉండగా, 5,09,966.82 ఎకరాలకు గతంలో రైతుబంధు ఇచ్చారు. ఇక్కడ కూడా చాలా భూములు రియల్ వెంచర్లుగా మారాయి. రోడ్లు, పరిశ్రమల నిర్మాణం కోసం భూసేకరణలోకి వెళ్లి పోయాయి. వీటికి కూడా ఈసారి రైతుభరోసా తొలగించనున్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా..

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డు ఉండి, ఏడాదిలో 20 రోజులు ఉపాధి పనులకు వెళ్లిన భూమిలేని వ్యవసాయ కూలీలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. కుటుంబంలో ఒకరికి మాత్రమే ఏడాదికి రూ.12వేలు రెండు విడతలుగా ఇస్తారు. ఖమ్మం జిల్లా పరిధిలో 3,06,404 మంది కూలీలకు జాబ్‌కార్డులు ఉండగా 1,73,421 మంది ఉపాధి పనులకు హాజరవుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,19,006 జాబ్‌కార్డులు ఉండగా 1,35,946మంది ఉపాధి పనులకు హాజరవుతున్నారు. ఇందులో 2,28,269 జాబ్‌కార్డులకు సంబంధించిన కూలీలు పనులు నిర్వహించారు. వీరిలో అర్హులను గుర్తించాల్సి ఉంది. డీఆర్‌డీఏకు సంబంధించిన మండల, గ్రామస్థాయి బృందం అర్హులను గుర్తించే పనుల్లో ఉంది.

అర్హులకు రేషన్ కార్డులు..

దశాబ్ద కాలం తరువాత పేదలకు ప్రభుత్వం రేషన్ కార్డులను అందించబోతోంది. ఎన్నోఏళ్లుగా ఎంతో మంది రేషన్‌కార్డుల (మిగతా 6వ పేజీలో)



తగలబడుతున్న పత్తి బస్తాలు

వ్యవసాయ మార్కెట్‌లో అగ్ని ప్రమాదం

- సుమారు 400 బస్తాల ఆహుతి
- రూ.14 లక్షల వరకు నష్టం
- షార్ట్ సర్క్యూటే కారణమని అనుమానాలు
- ఫైరింజన్ లేని మార్కెట్

ఖమ్మం మార్కెట్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. షెడ్లలో నిల్వ ఉంచిన ఇద్దరు వ్యాపారులకు చెందిన సుమారు 400 పత్తి బస్తాలు అగ్నికి ఆహుతయ్యాయి. సదరు వ్యాపారికి (మిగతా 6వ పేజీలో)

స్వగ్రామంలో తుమ్మల సందడి

సంక్రాంతి వేళ గ్రామస్థులతో ఆత్మీయంగా మాటామంతీ



గండుగులపల్లిలో పలువురిని పలకరిస్తూ... 6

ఎన్టీఆర్ వ్యక్తి కాదు.. సామూహిక శక్తి

- తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు
- టీడీపీ అధికార ప్రతినిధి, టీటీడీ సభ్యుడు నర్సిరెడ్డి
- కాకర్ల గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



కాకర్లలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నర్సిరెడ్డి తదితరులు 6

భద్రాద్రిలో భక్తజన సందోహం

- ఆరు రోజుల్లో రూ.45 లక్షల ఆదాయం
- స్వామివారిని దర్శించుకున్న అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్
- వైభవంగా సాగిన రథ సేవ 6

20న ఏఏఐ బృందం రాక

- కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై సర్వే
- రామవరం గరీబ్‌పేట ప్రాంతంలో 950 ఎకరాలు సిద్ధం
- ఏర్పాట్లు చేస్తున్న అధికార యంత్రాంగం 7

శవమై తేలిన సంజయ్...

- రెండు రోజుల క్రితం అర్ధరాత్రి నగరంలో అదృశ్యం
- దుండగులు ఓ యువతిని చంపారని, తననూ చంపుతున్నారని వాయిస్ మెసేజ్
- గాలింపులు చేస్తుండగానే.. సాగర్ కాలువలో విగతజీవిగా లభ్యం
- మృతదేహంతో రోడ్డుపై కుటుంబ సభ్యుల ధర్నా
- ఎలా మృతిచెందాడనే దానిపై లభ్యంకాని క్లూ
- హత్య, ఆత్మహత్య కోణంలో పోలీసుల దర్యాప్తు



సంజయ్ (ఫైల్)



సంజయ్ మృతదేహం



ధర్నా నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులు, స్థానికులు

ఖమ్మం రూరల్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం ఖమ్మం నగర శివారులో అదృశ్యమైన యువకుడు.. చివరకు శవమై కనిపించాడు. అతడి మృతదేహం మంగళవారం సాగర్ కాలువలో లభ్యమైంది. అయితే అతడి మృతి వెనుక ఉన్న మిస్టరీ మాత్రం వీడలేదు. ఈ సంఘటన నగరంలో తీవ్ర సంచలనం సృష్టించగా, బాధిత కుటుంబం కన్నీరు మున్నీరవుతోంది.

ఖమ్మంరూరల్ మండలం పోలేపల్లి పరిధిలోని రాజీవ్ గృహకల్ప ప్రాంతానికి చెందిన పండెపు హనుమంతరావు, మమత దంపతులకు జ్ఞానసాయి, సంజయ్‌కుమార్ (22) అనే ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు జ్ఞానసాయి హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న కుమారుడు సంజయ్‌కుమార్ కూడా అన్న వద్దనే ఉండి చదువుకుంటున్నాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా సంజయ్‌కుమార్ గత ఆదివారం హైదరాబాద్ నుంచి ఖమ్మం వచ్చాడు. అదేరోజు అర్ధరాత్రి (తెల్లవారితే సోమవారం) అతడి అన్న జ్ఞానసాయి కూడా హైదరాబాద్ నుంచి ఖమ్మం వస్తుండడంతో అతడిని రిసీవ్ చేసుకునేందుకు ఖమ్మం బస్టాండ్‌కు వెళుతున్నానని ఇంట్లో చెప్పి ఆదివారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో బైక్‌పై బయటికి వెళ్లాడు. కొంతసేపటి తరువాత తనను ఓ ఆటో ఢీకొట్టిందని తండ్రి హనుమంతరావుకి ఫోన్ చేసి చెప్పాడు. అనంతరం మరికొంత సమయానికి సాగర్ కాల్వకట్టపై ఆటోలో ఓ అమ్మాయిని చంపారని, తనను కూడా చంపుతున్నారని అన్న జ్ఞానసాయి ఫోన్‌కు వాయిస్ మెసేజ్ పంపించాడు. ఆ తరువాత సంజయ్ ఫోన్ స్విచ్‌ఆఫ్ అయింది. దీంతో కుటుంబ సభ్యులు, కాలనీ యువకులు మున్నేరు, సాగర్ కాలువ కట్టపైకి వెళ్లి గాలించగా సంజయ్‌కుమార్ బైక్ కనిపించింది. కానీ అతడు కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

సాగర్ కాల్వలో మృతదేహం

ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత సంజయ్‌కుమార్ అదృశ్యం కాగా, (మిగతా 6వ పేజీలో)

అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు

» పల్లెపట్నంలో మూడు రోజుల పాటు సందడే సందడి

» కనుమ నాడు పూజలందుకున్న పశువులు

ఖమ్మం సాంస్కృతికం/కొత్తగూడెం సాంస్కృతికం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సంబురాలు ఉమ్మడి జిల్లాలో అంబరాన్నంటాయి. ఊరూరా పిల్లలు, యువతీయువకులు గాలిపటాలను ఎగురవేశారు. ఖమ్మం తదితర నగరాలు, ఇతర పట్టణాల నుంచి పల్లెలకు జనం తరలివెళ్లడంతో పల్లెలు నిండుతనాన్ని సంతరించుకున్నాయి.. తమ స్వగ్రామాలను విడిచి ఉద్యోగం, వ్యాపారాల కోసం పట్టణాలు, నగరాలకు వలస వచ్చిన వారు తమ ఊళ్లను వెతుక్కుంటూ పోయి పండుగల్లో పాల్గొన్నారు. దీంతో రెండు రోజుల పాటు ఖమ్మం తదితర ముఖ్య పట్టణాల రోడ్లు వెలవెలబోయాయి.


పతంగులు ఎగురవేస్తున్న దృశ్యం

జిల్లాకు సరిహద్దుగా ఆంధ్రా ప్రాంతాలు ఉండటంతో సంస్కృతి మిశ్రమంగా మారి సంక్రాంతి సందర్భంగా ఆంధ్ర ప్రాంతాలకు దీటుగా జిల్లాలో పండుగ ఉత్సాహం వెల్లివిరిసింది. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, భోగి మంటలు, చెరకు గడలు, పాలపొంగుల రంగురంగుల గాలి పటాల సరదాలతో సంకురాత్రి సరదాగా గడిచింది. లంగా ఓణీలు, పంచెకట్టు, లాల్చీలు, తదితర సంప్రదాయ దుస్తులను ధరించేందుకు ఆసక్తి చూపారు. ఇళ్ల ముందు పెద్దపెద్ద ముగ్గులు వేసి మహిళలు వాటికి ఓపికగా రంగులద్ది గొబ్బెమ్మలు, రేగుపళ్లను, తదితర పూజా సామగ్రితో అలంకరించారు.

తెల్లవారుజామునుంచే దేవాలయాలను సందర్శించటంతో ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. అనంతరం బంధుమిత్రులతో పిండి వంటల విందువినోదాలతో గడిపారు. అరిసెలు, పొంగళ్లు తదితర పండుగ రుచులను బంధుమిత్రులకు పంచుతూ పండుగ పరమార్థాన్ని చాటారు. సంక్రాంతి అంటే పాడి పంట, ప్రకృతితో మేమేకం కావటం కనుక బుధవారం కనుమ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులను రంగులతో అలంకరించి పూజలు చేశారు.. ఆవులు, ఎద్దులు, దూడలపైన


చింతకాని మండలం పాతర్లపాడులో పశువులకు పూజలు

గుక్కా రంగులు చల్లి, కొమ్ములను, ఎడ్ల బండ్లను రంగులతో అలంకరించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో.....

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంగళ, బుధవారాల్లో సంక్రాంతి, కనుమ సంబరాలు అంబరాన్నంటాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పల్లె, పట్టణాల్లో తెలుగు ముంగిళ్లన్నీ రంగు రంగుల ముగ్గులతో కళకళలాడాయి. కుల, మతాలకు అతీతంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొని చిన్న, పెద్ద కలిసి గాలి పటాలను ఎగురవేస్తూ హోరెత్తించారు. మహిళలు వేసిన రకరకాల ముగ్గులు, గొబ్బెమ్మలు సంక్రాంతి వైభవాన్ని చాటి


బైక్‌పై మోడ్రన్ హరిదాసు

చెప్పాయి. తెల్లవారుజామునే తలంటూ స్నానాలు ఆచరించి సాంప్రదాయ దుస్తులను ధరించి పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో వేడుకగా నిర్వహించారు. సంక్రాంతి, కనుమ పండుగతో బంధుమిత్రులతో ఇళ్లన్నీ సందడిగా మారాయి. కనుమ సందర్భంగా రథం ముగ్గులు వేసి ఇతర వాకిళ్లకు అనుసంధానం చేస్తూ సంక్రుడికి వీడ్కోలు పలికారు. చిన్నారులు, యువతలు, యువకులు గాలిపటాలు ఎగురవేసి సందడి చేశారు. రైతులు పశువులకు ప్రత్యేక పూజలు చేశారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కుటుంబసమేతంగా నూజివీడులో జరిగిన కోడిపందేలకు హాజరై తిలకించారు.



కొత్త అల్లుడికి 120రకాల వంటలు

వైరా, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీ 12వ వార్డు గాంధీనగర్‌లో సంక్రాంతి పర్వదినాన మంగళవారం కొత్త అల్లుడికి 120 రకాల వంటలతో అత్తింటివారు భోజనాన్ని వడ్డించారు. అల్లుడు కొనకళ్ల సందీప్, కుమార్తె మధుశ్రీ దంపతులకు అత్తమామలు నందిగామ భాస్కర్‌రావు, సుజాత దంపతులు 120రకాల వంటకాలను ఏర్పాటుచేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సుధాపల్లి గ్రామానికి చెందిన సందీప్‌తో మధుశ్రీకి ఇటీవల వివాహం జరిగింది. ఈ వివాహం తర్వాత తొలిసారి సంక్రాంతి పండుగకు వచ్చిన కొత్త అల్లుడికి అత్తమామలు 120 రకాల వంటలతో మర్యాదలు చేశారు. దీంతో అల్లుడు ఉబ్బితబ్బిబ్బైపోయాడు. తన పట్ల అత్తమామలు చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపాడు.


రథోత్సవం దృశ్యం


రామాలయంలో అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్

రామాలయంలో భక్తుల సందడి

» వరుస సెలవులతో పెరిగిన భక్తుల తాకిడి

» ఆరు రోజుల్లో రూ.45లక్షల ఆదాయం

» స్వామిని దర్శించుకున్న అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్

» వైభవంగా రథోత్సవం

భద్రాచలం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి రామయ్య ఆలయానికి గత ఆరు రోజులుగా భక్తుల తాకిడి అధికమైంది. సంక్రాంతి సెలవులను పురస్కరించుకుని వరుసగా ఆరురోజుల పాటు వేలాది మంది భక్తులు రామయ్యను దర్శించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి భక్తులు ముందుగానే భద్రాచలం చేరుకున్నారు. దీంతో దేవస్థానం పరిధిలోని కాటేజీలు, సత్రాలు పూర్తిగా భక్తులతో నిండిపోయాయి. అలాగే పట్టణంలోని వివిధ లాడ్జీలు సైతం భక్తులతో నిండిపోయాయి. కాగా రామయ్యకు గత ఆరు రోజులుగా రూ.45లక్షలకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. ఇదిలా ఉండగా మంగళవారం భద్రాద్రి రామయ్యను రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య కుటుంబసభ్యులు దర్శించుకున్నారు. మంగళవారం రాత్రి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా యాగశాలలో ప్రత్యేక హోమం నిర్వహించి పూర్ణాహుతి గావించారు. అనంతరం శ్రీసీతారామచంద్రస్వామిని మేళతాళాలతో రథం వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక అలంకరణ చేసిన అనంతరం స్వామివారికి రథ సేవ నిర్వహించారు. ఈ సమయంలో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అంతకుముందు ప్రణయ కలహోత్సవం నిర్వహించారు.

సంప్రదాయబద్ధంగా రాపత్తుసేవ

భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో రాపత్తు సేవలు సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఏపీలోని అల్లూరి జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో నిర్వహించారు. బుధవారం గోదావరినది తీరంలోని పునర్వసు మండపంలో నిర్వహించారు. తొలుత స్వామివారిని ఆలయం నుంచి మేళతాళాలు, భాజభజంత్రీలు, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ తీసుకొచ్చి వేదికపై స్వామివారిని ఆసీనులను చేశారు. అనంతరం స్వామివారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, తదితర ప్రత్యేక పూజలు, వేద స్వస్తిని వైదిక సిబ్బంది నిర్వహించారు.

పూసుకుంటలో తుమ్మల మనుమడు

» పండుగ రోజు కొండరెడ్లతో గడిపిన ప్రయాగ్

» గత మార్చిలో పూసుకుంట, కటుకూరు గ్రామాల సందర్శన

» తమ సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్న గ్రామస్థులు

దమ్మపేట, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): 'తాతయ్యతో చెప్పి ఎన్నో ఏళ్లుగా తీరని మా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేశాడు..' అంటూ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మనుమడు ప్రయాగ్‌ను పూసుకుంట గ్రామానికి చెందిన కొండరెడ్లు కొనియాడుతూ సత్కరించారు. మారుమూల అటవీప్రాంతంలో ఉన్న పూసుకుంట కొండరెడ్ల కుటుంబాలను మంగళవారం సంక్రాంతి పండుగరోజు ప్రయాగ్ సందర్శించి వారితో గడిపాడు. గతేడాది మార్చి 13న ప్రయాగ్ పూసుకుంట, కటుకూరు గ్రామాలను సందర్శించాడు. అప్పుడు గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను తెలుసుకొని, వాటిని తన తాతయ్య దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చాడు. ఈ క్రమంలోనే మంత్రి తుమ్మల గత డిసెంబరులో పూసుకుంటను సందర్శించి సమస్యలు తెలుసుకొని సంక్రాంతిలోపు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ బోర్లు వేసి పామాయిల్ మొక్కలు నాటి అభివృద్ధి పనులను ఇటీవల మంత్రి తుమ్మల ప్రారంభించారు. బ్రిడ్జిలకు శంకుస్థాపన చేశారు.

ఈ క్రమంలో సంక్రాంతి పండుగ సెలవులకు గండుగులపల్లి వచ్చిన ప్రయాగ్.. మరోమారు పూసుకుంట గ్రామాన్ని సందర్శించి కొండరెడ్లతో గడిపి వారికి స్వీట్ ప్యాకెట్లను అందజేశాడు. 'మీ ద్వారా మా సమస్యలు పరిష్కారం అవుతున్నాయి..' అంటూ కొండరెడ్లు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో అనేకమంది వివిధ రకాల అనారోగ్యానికి గురవుతున్నారని తెలుపగా, తాతయ్యతో చెప్పి మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేయిస్తానని ప్రయాగ్ హామీ ఇచ్చాడు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రయాగ్‌ను సత్కరించారు. ప్రయాగ్ వెంట కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, తుమ్మల శేషుబాబు తదితరులు వున్నారు.


ప్రయాగ్‌ను సత్కరిస్తున్న పూసుకుంట వాసులు



ముగ్గువెంకటాపురంలో విచిత్ర ఫ్లెక్సీ

కల్లూరు, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మండలంలోని ముగ్గువెంకటాపురంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీ చర్చనీయాంశంగా మారింది. ఈ ఫ్లెక్సీలో ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, సినీ హీరో బాలకృష్ణ ఫొటోలతోపాటు సైకిల్, కారు గుర్తును ముద్రించారు. అలాగే చంద్రబాబు ఫొటో కింద బాస్ ఈజ్ బ్యాక్ అని, కేసీఆర్ ఫొటో కింద బాస్ ఈజ్ కమింగ్ సూన్ అని, బాలకృష్ణ ఫొటో కింద డాకు మహరాజ్ అని ముద్రించారు. అయితే స్థానికులు ఏ ఉద్దేశంతో ఈ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారో పేర్కొనలేదు. మొత్తానికి పండుగ వేళ ఈ విభిన్న ఫ్లెక్సీ చర్చనీయాంశంగా మారింది.

స్వగ్రామంలో తుమ్మల సందడి

దమ్మపేట, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన స్వగ్రామం గండుగులపల్లిలో మంగళవారం ఆత్మీయంగా గడిపారు. మంగళవారం ఉదయాన్నే తన వ్యవసాయ క్షేత్రాలను సందర్శించటంతో పాటు తనకు ఇష్టమైన పశువులతో కొంతసేపు గడిపారు. అనంతరం అదేగ్రామంలో వున్న తన సోదరులు జానకిరామయ్య, చెన్నారావు నివాసాలకు వెళ్లి కుటుంబసభ్యులను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు, బంధువులు వచ్చి తుమ్మలను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తుమ్మలను కలిసిన వారిలో బండి గుర్నాధరెడ్డి, దొడ్డా ప్రసాద్, పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, పర్వతనేని అమరనాథ్, రాసూరి గంగరాజు, తిరుమలరావు, మోరంపూడి బాబురావు, సీతారామారావు తదితరులున్నారు. మరోవైపు తుమ్మల తనయుడు యుగంధర్ కూడా గ్రామంలో పలువురిని కలిసి ఆప్యాయంగా పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తుమ్మల మనుమడు ప్రయాగ్ పూసుకుంటలో కొండరెడ్లతో గడిపాడు.

శవమై తేలిన సంజయ్...

(5వ పేజీ తరువాయి)

అతడి మృతదేహం మంగళవారం సాయంత్రం కొణిజర్ల మండలం తనికెళ్ల పరిధిలోని సాగర్ కాల్వ లాకులవద్ద లభ్యమైంది. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి సంజయ్ మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహానికి బుధవారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

న్యాయం చేయాలని ధర్నా

తమ కుమారుడిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారని, హంతకులను వెంటనే అరెస్టు చేయాలని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సంజయ్ కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై సంజయ్ మృతదేహంతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సంజయ్ అదృశ్యమైన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోలేదని ఆరోపించారు. పోలీసులు వెంటనే స్పందించి ఉంటే తమ కుమారుడు బతికేవాడని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కుటుంబ సభ్యులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అనంతరం సంజయ్‌కుమార్ అంత్యక్రియలు పూర్తి చేశారు.

వీడని మిస్టరీ

సంజయ్ ఎలా మృతిచెందాడనేది మిస్టరీగా మారింది. ఎవరైనా హత్య చేశారా? లేక అతడే ఆత్మహత్య చేసుకుని ఉంటాడా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. సంజయ్ తన తన్నకు వాట్సాప్‌లో పంపిన వాయిస్ మెసేజ్ ప్రకారం ఆటోలో అమ్మాయిని అపహరించినట్టు కానీ, హత్య జరిగినట్టు కానీ పోలీసులకు ఇంతవరకు ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలుస్తోంది. ఈ విషయమై రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సంజయ్ అదృశ్యమైన వెంటనే నాలుగు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామని, ఇంతలో సంజయ్ మృతదేహం తనికెళ్ల వద్ద సాగర్ కాలువలో దొరికిందని తెలిపారు. త్వరలోనే అన్ని ఆధారాలను సేకరించి బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని తెలిపారు.

కోడిపందేలకు ఫిదా

(5వ పేజీ తరువాయి)

సమాచారం. తెలంగాణ సరిహద్దుల్లో వున్న ఏపీలోని జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలోని కుక్కునూరు, చీరవెల్లి, ఏలేరు, వేలేరుపాడు, తాటాకులగూడెం, జీలుగుమిల్లి, కామయ్యపాలెం, అంకన్నగూడెం, శ్రీనివాసపురం, జంగారెడ్డిగూడెం, టీ నర్సాపురం, తడికలపూడి ప్రాంతాల్లో భారీగా పగలు, రాత్రుళ్లు కోడి పందేలు జరిగాయి. వీటితోపాటు తాడేపల్లిగూడెం, భీమవరం, ఏలూరు, చింతలపూడి తదితర ప్రాంతాల్లో సకల సౌకర్యాలతో భారీ సెట్టింగుల మధ్య కోడి పందేలు జరిగాయి. ఈ సారి పందేలలో మహిళలు సైతం పాల్గొన్నారు.

బిరులు ఏర్పాటు చేసిన ప్రాంగణంలో గ్యాంబ్లింగ్, పేకాట, మద్యం, మాంసం దుకాణాలతో పాటు పందెపురాయుళ్లకు ఉత్సాహం కలిగించేలా సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఒక్కో బరిలో రూ.50లక్షల నుంచి కోటికిపైగా ఒక్కోరోజు ఒక్కో విధంగా జరిగినట్టు చెపుతున్నారు.

పెద్ద పెద్ద బిరుల్లో ఒక్క రోజుకే కోట్లలో పందేలు జరిగినట్లు చెపుతున్నారు. పందేలతోపాటు వివిధ రకాల జూదాల ద్వారా భారీగా నగదు టర్నోవర్ జరిగింది. మద్యం వ్యాపారం భారీ ఎత్తున జరిగింది. కోడిపందేలలో పాల్గొనేందుకు తెలంగాణాలోని పందెపురాయుళ్లు మూడు రోజుల పాటు వివిధ రకాల వాహనాలలో ఏపీకి తరలిపోయారు. పందెపురాయుళ్లు, చూ డటానికి వెళ్లేవారు చాలామంది ఏపీకి తరలిపోవడంతో తె లంగాణాలోని సరిహద్దు గ్రామాలు ఖాళీగా కనిపించాయి.

కాగా, వైరాకు సరిహద్దులో ఉన్న ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలంలోని నెమలి, ఊటుకూరులకు వైరా ప్రాంత ప్రజలు ఎక్కువగా తరలివెళ్లి కోడిపందేలు ఇతర పోటీల్లో పాలుపంచుకున్నారు. మరికొంతమంది తిరువూరు, వత్సవాయి, విజయవాడ, గన్నవరం, భీమవరం, ఏలూరు తదితర ప్రాంతాలకు తరలివెళ్లారు. అలాగే ఎర్రుపాలెం మండలంలోని పలు గ్రామాల వాసులు కూడా ఈ మూడు రోజులు ఆంధ్రాకు తరలివెళ్లారు. ఇక్కడి సరిహద్దున ఏపీలో ఉన్న మొరుసమిల్లి, పొందుగుల, రుద్రవరం, జి.కొండూరు, గంపలగూడెం, తునికిపాడు, ఇనగడపలలో ఆంధ్రా ప్రభుత్వం బిర్రులకు అనుమతినిచ్చింది. దీంతో పెద్దసంఖ్యలో జనం తరలివెళ్లారు. బోనకల్ సరిహద్దు గ్రామమైన వత్సవాయిలో బిర్రులు నిర్వహించగా వాటిని వీక్షించేందుకు ప్రజలు తరలి వెళ్లారు.

మూడు రోజులపాటు మకాం...

భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా తాతకుంట్ల, కొర్లమండ, మల్లేల, తిరువూరు, కాకర్ల, రాఘవాపురం, జనార్ధనవరం, నూజివీడు, విజయరాయి, దెందులూరు, పెద్దపాడు, పెద్దవేగి, కైకలూరు, ఉంగుటూరు, భీమవరం, పెద్ద అమిరం, ఉండి, ఆకివీడు తదితర ప్రాంతాలలో కోడిపందేల బిర్రులు భారీగా నిర్వహించారు. మూడు రోజులపాటు పందెంరాయుళ్లు మకాం వేసి మరీ పందేలలో పాల్గొన్నారు.

రూ.కోట్లలో పందేల జోరు

బిర్రుల వద్ద కోండిపందేలతో పాటు పేకాట, గుండాట, కోతముక్క శిబిరాలు నిర్వహించారు. కరెన్సీని లెక్కపెట్టేందుకు మనీ కౌంటింగ్ మిషన్లు కూడా తెచ్చి సకల సౌకర్యాలతో భారీగా ఏర్పాట్లు చేసినట్లు పందెంరాయుళ్లు చెబుతున్నారు. బిర్రుల పక్కనే కొన్నిచోట్ల మద్యం దుకాణాలు, భోజనాలు ఏర్పాటు చేశారు.

ఫ్లడ్ లైట్ల వెలుగుల్లో రేయింబవళ్లు పందేలు నిర్వహించారు. ప్రత్యేకంగా డ్రోన్లు, అత్యాధునిక కెమెరాలతో వీడియో, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ చేయగా భారీ స్క్రీన్లపై కోడిపుంజుల సమరాన్ని లైవ్ టెలికాస్ట్ చేశారు. అతిథులకు సరికొత్త రుచులు అందించేలా వంట మనుషులను ఏర్పాటు చేశారు.

మహిళామణులు సైతం..

ఈసారి పందేలకు మహిళలు కూడా తరలివెళ్లడం కనిపించింది. బ్యాగుల నిండా డబ్బులు తీసుకొచ్చి పందేలు వేయడం, బౌన్సర్లతో బందోబస్తు పెట్టుకోవడం కనిపించింది. అదేవిధంగా పందేలకు వచ్చేవారికి మందుతో పాటు విందు భోజనం, బసను కూడా కొన్నిచోట్ల ఏర్పాటు చేశారు. పందేలలో కొందరు డబ్బులు పోగొట్టుకోగా, మరికొందరు జేబులు నింపుకొన్నట్లు సమాచారం. మొత్తమ్మీద ఏపీ ప్రాంతాల్లో సాగిన కోడిపందేలు.. సరిహద్దున వున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామాల్లో ఉత్కంఠను, సందడిని సృష్టించాయి.

సర్వే సవాల్

(5వ పేజీ తరువాయి)

కోసం దరఖాస్తులు ఇచ్చి ఎదురు చూస్తున్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శితో పాటు ఇతరులు సర్వే నిర్వహించి అర్హులను గుర్తించాల్సి ఉంది. ఇప్పటికే ప్రజాపాలనలో నిర్వహించిన కులగణనలో రేషన్ కార్డులు లేనివారి వివరాలను కూడా సేకరించారు. ఖమ్మం జిల్లా పరిధిలో ఇప్పటి వరకు 4,11,143 రేషన్ కార్డుల ద్వారా పేదలకు బియ్యాన్ని అందిస్తున్నారు. జిల్లాలో రేషన్‌కార్డులు లేనివారినుంచి 30,665 దరఖాస్తులు రాగా 22,834 దరఖాస్తులు పరిశీలనలో గుర్తించారు. మరో 10,884 కార్డులను పేరుమార్పులకు వచ్చాయి. ఇందులో సుమారు 4,963 దరఖాస్తులకు ఆమోదం లభించింది. వీటన్నింటినీ గ్రామస్థాయి బృందాలు తనిఖీ చేసి అర్హులైన పేదలను గుర్తించబోతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,93,263 కార్డుల ద్వారా రేషన్‌బియ్యాన్ని అందిస్తున్నారు. కాగా రేషన్‌కార్డులు కావాలని 43,061 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 20,438 పెండింగ్‌లో ఉన్నాయి. మరో 10,752 కార్డులు పరిశీలనలో ఉ న్నాయి. వీటిని సమగ్రంగా పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేయబోతున్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు..

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కూడా ఈసారి ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతోంది. జనవరి 26 నుంచి అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ద్వారా జరగనుంది. పట్టణాల్లో ఏడాదికి రూ.2లక్షలు, గ్రామాల్లో లక్షన్నరలోపు ఆదాయం ఉండి ఇల్లు లేని పేదలు, ఖాళీ స్థలం ఉండి నిర్మించుకునేందుకు ముందుకొచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నారు. తొలివిడతలో అతి నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఎస్సీ, ఎస్టీలకు రూ.6లక్షలు, ఇతరులకు రూ.5లక్షలు ఈ పథకం కింద నిధులు కేటాయిస్తారు. ఖమ్మం జిల్లాలో 3,57,869 దరఖాస్తులు వచ్చాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,73,493 దరఖాస్తులు రాగా 93శాతం సర్వే పూర్తి చేశారు. కాగా గురువారం నుంచి జరిగే సర్వేలో లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ జరుగనుంది.

కమిటీల భాగస్వామ్యం, అధికారులకు పరీక్షే

ప్రభుత్వం అమలు చేయబోతున్న రైతుభరోసా ఇందిరమ్మ ఆత్మీయభరోసా రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఇందిరమ్మ కమిటీలను భాగస్వామ్యం చేశారు. గ్రామ సభల నిర్వహణలో ఇందిరమ్మ కమిటీలు కీలకపాత్ర పోషించబోతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామాల్లో లబ్ధిదారుల జాబితా రూపకల్పన అధికారులకు కత్తిమీద సాముకానుంది. 'కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం' అన్నట్లుగా అనర్హులను లబ్ధిదారుల జాబితాలో చేరిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఇప్పటికే మంత్రులు హెచ్చరించారు. మరోవైపు గ్రామస్థాయిలో లబ్ధిదారుల జాబితా రూపకల్పనలో ఇందిరమ్మ కమిటీల నుంచి వత్తిళ్లు వచ్చే అవకాశం ఉంది.

వ్యవసాయ మార్కెట్‌లో అగ్ని ప్రమాదం

(5వ పేజీ తరువాయి)

సుమారుగా రూ. 14 లక్షలు వరకు నష్టం వాటిల్లినట్టు సమాచారం. మార్కెట్ యార్డులకు గత ఆరు రోజులుగా సంక్రాంతి సెలవులు ఉన్నప్పటికీ అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడం గమనార్హం. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని పలువురు వ్యాపారులు అనుమానం వ్యక్తం చేస్తుండగా పలువురు మాత్రం ఆకతాయిల పనే అని అంటున్నారు. మార్కెట్ యార్డులో సెక్యూరిటీ వ్యవస్థ సరిగ్గా లేనందున కొంతమంది ఆకతాయిలు నిత్యం గంజాయి, మద్యం, సిగరెట్లు తాగడానికి ఇక్కడికి వస్తుంటారని, వారే ఈ ఘటనకు కారణమని కొంతమంది వ్యాపారులు పేర్కొంటున్నారు. మార్కెట్‌కు కేటాయించిన ఫైరింజన్ ఇక్కడ కాకుండా మరో ప్రాంతానికి పంపించడంతో మార్కెట్‌లో పంటలకు రక్షణ లేకుండా పోయిందని పలువురు వ్యాపారులు వాపోతున్నారు. అగ్ని ప్రమాదంలో పత్తి పూర్తిగా కాలిపోయిన తరువాత రెండు ఫైరింజన్‌లు వచ్చి మంటలను ఆర్పేశాయి. ప్రమాదం జరిగిన అనంతరం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మార్కెట్ కమిటీ నూతన కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన యరగర్ల హనుమంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ సందర్శించారు. మార్కెట్‌కు ఫైరింజన్ ఆవశ్యకతపై గతంలో 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించినా అధికారులు స్పందించలేదు. కాగా, అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న ఘటనపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరా తీశారు. జిల్లా అధికార యంత్రాంగం అక్కడికి చేరుకోవాలని ఆదేశించారు. సంఘటనపై నివేదిక ఇవ్వాలని కోరారు.

ఎన్టీఆర్ వ్యక్తి కాదు.. సామూహిక శక్తి

జూలూరుపాడు, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాషకు జవజీవాలను నింపి ప్రాణ ప్రతిష్ట చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని, తెలుగువారి ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ ఒక ప్రతీక అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని కాకర్ల గ్రామంలో బుధవారం దివంగత నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సిరెడ్డితో పాటు టీడీపీ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి జూలూరుపాడులో టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి జూలూరుపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీగా కాకర్లకు తరలివెళ్లారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌తో కలిసి ఎన్టీఆర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. పార్టీ పతాకాన్ని నర్సింహులు ఎగురవేశారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకుడు తాళ్లూరి అప్పారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంత వరకు, తెలుగు వారు జీవించినంత వరకు ఎన్టీఆర్ చిరస్మరణీయుడని పేర్కొన్నారు. నటుడిగా ఆయన పోషించని పాత్ర లేదని, వెండితెర ఇలవేల్పుగా, జానపద, చారిత్రక, పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో మకుటం లేని మహారాజుల వెలుగొందారని కొనియాడారు. పేదవాడి ఆకలి తీర్చడానికి, బడుగు, బలహీనవర్గాల ప్రియబాంధవుడిగా మారి అన్నదాతల్లో వెలుగులు నింపిన మహానుభావుడు ఎన్టీఆర్ అని శ్లాఘించారు. తెలంగాణలో టీడీపీ జెండా ఎగురవేయడానికి కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.

టీడీపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు సమావేశాలు, ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీని బలోపేతం చేయాలని కోరారు. రాజకీయాల్లో స్థిమితం, స్థిరత్వం ఉండాలని, క్రమశిక్షణగా మెలగాలని ఉద్బోధించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ తన గెలుపునకు కృషి చేసిన టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని తెలిపారు.


సభలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ సభ్యుడు నర్సిరెడ్డి

ఈ కార్యక్రమంలో టీడీపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, ఉపాధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకూరి చలపతి, జిల్లా నాయకులు మందడపు సుధాకర్, కేతినేని హరీష్, కట్రం స్వామి, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, ఆరెం రామయ్య, ఆరెం వరలక్ష్మి, వడ్డె వెంకటనారాయణ, రోకటి రంగారావు, గోవిందు, నర్సింహారావు, చావా వెంకటేశ్వర్లు, కృష్ణారావు, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మాలోత్ మంగీలాల్‌నాయక్, దుద్దుకూరి మధుసూదన్‌రావు, యల్లంకి సత్యనారాయణ, పీజీ కృష్ణమూర్తి, గుండెపిన్ని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నేటినుంచి ఉర్సు ఉత్సవాలు

ఖమ్మం రూరల్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం రూరల్ మండలం బారుగూడెంలోని హజరత్ సయ్యద్ యాకూబ్ షాహవలీ దర్గాహ్‌లో గురువారం నుంచి ఉర్సు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ముతవల్లి దర్గాహ్ షరీఫ్ ఉత్తరాధికారులు మొహమ్మద్ నసీర్, షేక్ దావూద్ తెలిపారు. బారుగూడెంలోని దర్గాహ్ వద్ద బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించి ఉర్సు ఉత్సవాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గురువారం నుంచి 18 వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఉర్సు ఉత్సవాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటుగా ఇతర జిల్లాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముజావర్లు అర్ఫాత్, అర్ఫాన్, అబ్బాస్, ఖాజ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ కూరగాయల ధరలు

కూరగాయలు ధరలు
(కిలో ఒక్కంటికి రూపాయల్లో)

టమాటా	24రూ.
వంకాయ	44
గుత్తి వంకాయ	50
బీరకాయ	58
పచ్చిమిర్చి	38
కాకరకాయ	48
బెండకాయ	44
పొట్లకాయ	50
దోసకాయ	48-50
నాటుచిక్కుడు	100
గోరుచిక్కుడు	54
క్యాబేజీ	24
దొండ	48-54
సొరకాయ	18
క్యారెట్	44
క్యాప్సికం	58
ఆలుగడ్డ	34
ఉల్లిగడ్డ	40-45
కోడిగుడ్లు ట్రే (30 గుడ్లు)	160
కొత్తిమీర కట్ట	20

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం మార్కెట్

CINEMA సినిమా

నగరంలో చిత్రాలు..

వినోద:	గేం చేంజర్
శ్రీనివాస:	డాకు మహారాజ్
సాయిరాం:	డాకు మహారాజ్
కేపీఎస్:	గేం చేంజర్
తిరుమల:	సక్రాంతికి వస్తున్నాం
సినీగెలాక్సీ:	యూఐ

కొత్త రేషన్‌కార్డులకు వేళాయే..

- నేటినుంచి 18వరకు లబ్ధిదారుల ఎంపిక సర్వే
- 19 నుంచి 21 వరకు గ్రామసభలు
- ఖమ్మం నగరంలో 5,200 దరఖాస్తుల పరిశీలన
- కుల గణన సర్వే వినతుల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక
- సమీక్షించిన అదనపు కలెక్టర్ శ్రీజ


సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ఖమ్మం సంక్షేమ విభాగం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు అందే ప్రభుత్వ ఉచిత బియ్యం నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు ప్రతి సంక్షేమ పథకం అమలుకు రేషన్ కార్డునే ప్రభుత్వం ప్రమాణికంగా పరిగణిస్తోంది. అయితే గత పదేళ్లగా నూతన రేషన్ కార్డులు మంజూరు కాలేదు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత కలిగిన కుటుంబాలకు నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి జరిగిన వెంటనే కొత్త రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కుల గణన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా రేషన్‌కార్డులు కోసం దరఖాస్తులు చేసిన వారికి క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రారంభం కానుంది.

రేషన్‌కార్డులకు 5,200ల దరఖాస్తులు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సమగ్ర కుల గణన సర్వే చేపట్టింది. వాటిలో వచ్చిన దరఖాస్తులు ఆధారంగా రేషన్‌కార్డులు లేని వారు దరఖాస్తులు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు జాబితాలను పంపింది. వాటి ఆధారంగా నూతన రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపిక జరగనుంది. ఖమ్మం నగర పాలక సంస్థ పరిదిలో రేషన్‌కార్డుల కోసం 5,200 కుటుంబాలు దరఖాస్తులు చేశాయి.

18వరకు లబ్ధిదారుల ఎంపిక సర్వే

కులగణనలో వచ్చిన సర్వే ఆధారంగా ఖమ్మం నగర పాలక సంస్థలో డివిజన్ల వారీగా 60 డివిజన్లకు 60 ప్రత్యేక బృందాలను మేయర్ పునుకొల్లు నీరజ సూచనలతో కమిషనర్ అభిషేక్ ఆగస్త్య ఏర్పాటు చేశారు. ప్రతి డివిజన్‌కు ఒక వార్డు ఆఫీసర్‌తో పాటుగా మెప్మా రిసోర్స్ పర్సన్‌లను బృందాలుగా నియామకం చేశారు. గురువారం నుంచి 18వరకు కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తులు చేసిన వారి నివాసాలకు వెళ్లి వారి ఆర్థిక స్థితిగతులను పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే జరగనుంది. 19 నుంచి 21 వరకు గ్రామ సభలు పూర్తి కానున్నాయి. ఒక్కో డివిజన్‌కు 100 నుంచి 150 మంది వరకు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేశా రు. ప్రతి రోజు ఒక్కో బృందం 30 దరఖాస్తుల ను పరిశీలించే విదంగా అధికారులు లక్ష్యాలను ఇచ్చారు.

ప్రత్యేక సమావేశం

నూతన రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపికపై ప్రభుత్వ మార్గదర్శకాలను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ వివరించారు. బుధవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో కేఎంసీ అధికారులు, సత్తుపల్లి, మధిర, వైరా మున్సిపాలిటీల కమిషనర్లతో సమావేశమైనారు. ఈనెల 16నుంచి 20 వరకు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టే అంశాలను వివరించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి తప్పులు జరగొద్దని, అర్హత కలిగిన వారికి మాత్రమే కొత్త రేషన్‌కార్డులు మంజూరు జరిగేలా ఎంపిక ప్రక్రియ పూర్తి కావాలని సూచించారు.

2న ఖమ్మంలో 'భూతకాలం' నాటిక ప్రదర్శన

ఖమ్మం సాంస్కృతికం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఫిబ్రవరి 2న రాత్రి 7 గంటలకు 'భూతకాలం' అనే ప్రత్యేకనాటికను ప్రదర్శించనున్నారు. ఈనాటిక రచన మూడభూషి దివాకర్ బాబు, దర్శకత్వం వెంకట్ గోవాడ. నెలనెల వెన్నెల సహకారంతో ఈ నాటికను ప్రదర్శించనున్నారు.

19న 'ధిక్కారం' కవితా సంకలనం ఆవిష్కరణ

మణిపూర్ మహిళలపై అత్యాచార అకృత్యాన్ని నిరసిస్తూ బాధితులకు బాసటగా ఉభయ రాష్ట్రాల్లోని కవుల కవితలతో రూపొందించిన 'ధిక్కారం' కవితాసంకలనం ఆ విష్కరణ ఈనెల 19న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో సాయంత్రం 6 గంటలకు జరుగుతుందని సీనియర్ కవి కపిలరాంకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలి

ఖమ్మంటౌన్, జనవరి15 (ఆంధ్రజ్యోతి): రాజ్యాధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్రసాహు, జిల్లా ఇన్‌చార్జ్ మేకతోటి పుల్లయ్య పేర్కొన్నారు. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదినం సందర్భంగా బుధవారం జడ్పీసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహంవద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం సంక్షేమ విభాగం/రఘునాథపాలెం, జనవరి 15(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ విద్యుత్ ఉపకేంద్రం మరమ్మతులు కారణంగా గురువారం ఆయా ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అధికారులు ప్రకటించారు. వివేకానంద నగర్, రమణగుట్ట, రాపర్తి నగర్ పెట్రోల్ బంక్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

రఘునాథపాలెం: రఘునాథపాలెం విద్యుత్ ఉపకేంద్రానికి ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా కోసం అదనంగా విద్యుత్ లైన్‌లు ఏర్పాటు సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ సంజయ్ తెలిపారు. గురువారం రఘునాథపాలెం వి ద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని రఘునాథపాలెం వ్యవసాయ కనెక్షన్లు, పువ్వాడ ఉదయ్‌నగర్, శివాయిగూడెం, గ్రీన్ కాలనీ, జింకలతండా, కోయచెలక గ్రామాలకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

సారవంతమైన నేలతో అధిక దిగుబడులు


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈవో శిరణ్మయి

రఘునాథపాలెం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): సారవంతమైన నేలతోనే అధిక దిగుబడులు వస్తాయని, నేల సారవంతాన్ని ప్రతి రైతు కాపాడుకోవాలని, పాస్పరస్ సాల్యూబులైజింగ్(పీఎస్‌బీ) వాడటం ద్వారా నేల సారవంతాన్ని రక్షించవచ్చని వీవీపాలెం ఏఈవో శిరణ్మయి రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం వీ వెంకటాపాలెం రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా రైతు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. పీఎస్‌బీ వినియోగం ద్వారా వరి, పెసర పంటలలో అధిక ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. వ్యవసాయ భూములు, కమతాల్లో మట్టి ఆరోగ్యానికి కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు.

అన్ని రంగాల్లో మహిళల పోటీ: పీవోడబ్ల్యూ

రఘునాథపాలెం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారని పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి పేర్కొన్నారు. రఘునాథపాలెం మండలం వేపకుంట్లలో పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో చేపట్టిన ముగ్గుల పోటీల విజేతలకు శిరోమణి బహుమతులను అందించి ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికలను విద్యాభ్యాసం చేయించటం ద్వారా వారికి మంచి భవిష్యత్ ఏర్పడుతుందన్నారు. జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, ప్రతాపనేని శోభ, తుడుం రూప్సీ, మేక రేణుకా, బాల రమాదేవి, శీలం కళావతి, మేక సుజాత, మాధవి, చెక్కల ఎల్లమ్మ, మేక సుధా, సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ మండల కార్యదర్శి కేలోత్ లక్ష్మణ్, నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, మేక రామనాథం, కూరాకుల నరసయ్య, గుణగంటి వీరబాబు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

కామేపల్లి, జనవరి 15(ఆంధ్రజ్యోతి): కామేపల్లి మండల పరిధిలోని పింజరమడుగు, అడవిమద్దులపల్లిలో యువతకు క్రికెట్ పోటీలు, మహిళలకు కబడ్డీ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. పింజరమడుగులో గుజ్జర్లపుడి భాను జ్ఞాపకార్థంగా బహుమతులను పీఏసీఎస్ వైస్‌చైర్మన్ గుజ్జర్లపుడి రాంబాబు అందజేశారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ఖమ్మం ఖానాపురంహవేలి జనవరి 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. నాలుగు రోజుల క్రితం ఖమ్మం జీఆర్పీ పోలీసుల పరిధిలోని బోనకల్, నాగులవంచ రైల్వే స్టేషన్ల మధ్యలో గుర్తు తెలియని(45)మగ మృతదేహం లభ్యం కాగా ఆ మృతదేహాన్ని ఖమ్మం నగరంలోని ప్రభుత్వ వైద్యశాల మార్చురిలో భద్రపరిచారు. ఎవరు రానందున జీఆర్పీ పోలీసులు, వైద్యశాల సిబ్బంది సమాచారం మేరకు అన్నం శ్రీనివాసరావు బల్లేపల్లి వైకుంఠదామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జీఆర్పీ ఎస్ఐ పారుపల్లి భాస్కరావు అన్నం సేవా సిబ్బంది పాల్గొన్నారు.

పాలేరుకు జలకళ

కూసుమంచి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): పాలేరు జలాశయం జలకళను సంతరించుకుంది. గరిష్టనీటిమట్టం నీటిమట్టం 23 అడుగులకుగాను 20.5 అడుగులకు చేరుకుంది. మొదటిజోన్‌నుంచి 3,492 క్యూసెక్కులన నీరు వచ్చి చేరుతుండగా, ఖమ్మంజిల్లా రెండోజోన్ ఆయకట్టుకు 3,703 క్యూసెక్కుల నీరు, పాలేరు పాతకాల్వకు 150 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం యాసంగి వరినాట్లు ముమ్మరంగా సాగుతుండగా ఎడమకాల్వ ఆయకట్టుకు వార బందీ ప్రకారం నీరు విడుదల చేస్తున్నారు. తాగునీటి అవసరాల నిమిత్తం మిషన్ భగీరథ ప్రాజెక్టు ద్వారా 135 క్యూసెక్కుల నీరు వినియోగిస్తున్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి

తిరుమలాయపాలెం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి డి.పుల్లయ్య అన్నారు. మంగళవారం తిరుమలాయపాలెంలోని రైతు వేధికలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలను ఈ నెల 24లోగా ప్రతీ గ్రామంలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల వివరాలను మండల కార్యాలయానికి పంపాలన్నారు. 26న లబ్ధిదాలకు వివరాలు చేరేలా ఎంపిక ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీ.వి.రామకృష్ణ, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఏవో సీతారామిరెడ్డి, ఎంపీవో సూర్యనారాయణ, ఆర్‌ఐలు వీరయ్య, లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

చిన్నారుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలి

ఖమ్మంటౌన్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): చిన్నారులకు ఆటల ద్వారా ఆనందాన్ని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు మహమ్మద్ సలాం, నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివారెడ్డి పేర్కొన్నారు. కనుమ సందర్భంగా బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో నర్సింహస్వామి గుట్ట వద్ద పిల్లలకు పతంగులు(గాలిపటాలు) పంపిణీ చేశారు. సలాం, సాంబశివారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లలు, యువత సెల్‌ఫోన్లకు బానిసలు కావటంతో వారిలో మానసిక ఉత్సాహం తగ్గిపోతున్నదన్నారు. క్రీడల ద్వారానే మానసికంగా, శారీరకంగా ఉత్సాహంగా ఉంటారని. తల్లిదండ్రులు పిల్లలను ఆటల విషయంలో ప్రోత్సాహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జ్వాలా నర్సింహారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

రేపు 'డబుల్' ఇళ్ల గ్రామసభ

కామేపల్లి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కామేపల్లి మండల పరిదిలోని పింజరమడుగు గ్రామంలో నిర్మించిన 20డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబందించి శుక్రవారం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామంలో 70మంది డబుల్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. వాటిలో గిర్దావర్ విచారణ చేసి 20మంది అర్హులను గుర్తించారన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామసభ నిర్వహించి అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు. అదేవిధంగా ముచ్చర్లలో 68 దరఖాస్తులు రాగా48 మంది అర్హులను గుర్తించినట్లు తెలిపారు. ముచ్చర్లలో ఈనెల 18న గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

● ఎన్డీ రాష్ట్ర నాయకుడు మధు

తిరుమలాయపాలెం జనవరి 15 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతుధర కల్పించాలని మార్కెట్‌లో దళారి వ్యవస్థను అరికట్టాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఆవునూరి మధు అన్నారు. బుధవారం మండలంలోని కాకరవాయిలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానం అమలుచేయలేదని, వరికి మద్దతు ధర ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు. మార్కె ట్లో రైతులను దోపిడి చేస్తున్నారని, దళారి వ్యవస్థను అరికట్టాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమీషన్ల పేరుతో రైతులదగ్గర దళారీలు దోచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.రాజేంద్రప్రసాద్, నాయకులు వెంకట్రామిరెడ్డి, గొర్రెపాటి రమేష్, వీరస్వామి, గడ్డం శ్రీనివాసరెడ్డి, బ్రహ్మాచారి, పట్టాభి, షబ్బీరు, విప్లవకుమార్, మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం

ఖమ్మంటౌన్/ఖమ్మం సంక్షేమ విభాగం జనవరి15 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 25వ డివిజన్ సీపీఎం శాఖల ఆధ్వర్యంలో కుమ్మరి బజార్‌లో సంక్రాంతి సంబు రాలు నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం ముగ్గులు, మ్యూజికల్‌చైర్ పోటీలను నిర్వహించారు. కాగా సంక్రాంతి సంబురాల్లో చిన్నారులు మైథిలి, నిరుపమ చేసిన కూచిపూడి నాట్యం పలువురిని ఆకట్టుకుంది. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు. ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్‌తో కలిసి బహుమతులు అందజేశారు. నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సంక్రాంతి అంటే రైతుల పండుగ అని, అయితే రైతుల కోసం 48రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జగజిత్‌సింగ్ దల్లేవాల్‌ను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవటం విచారకరమన్నారు. ఆయనకు మద్దతుగా రైతులు ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం, ఐద్వానేతలు పాల్గొన్నారు.

పాపటపల్లిలో..

ఖమ్మం సంక్షేమ విభాగం, (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా పాపటపల్లిలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. బుధవారం పాపటపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కూరాకుల గోపి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుంపటి నగేశ్, గ్రామ పెద్దలు అప్పని శంకర్, చప్పు లక్ష్మీనారాయణ, వుయ్యూరు లక్ష్మయ్య, పావురాల ఉషాబాబు, పర్వత సైదులు పాల్గొన్నారు.

'పరిశ సీతారత్నం ట్రస్ట్' సేవలు అభినందనీయం


విద్యార్థినికి చెక్కు అందిస్తున్న డీడబ్ల్యూవో రాంగోపాల్‌రెడ్డి

ఖమ్మం, ఖానాపురంహవేలి జనవరి15 (ఆంధ్రజ్యోతి): ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతగా నిలుస్తున్న పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్‌సేవలు అభినందనీయమని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో జేఎన్‌టీయూ హైదరాబాద్ కళాశాలలో బీఫార్మసీ మొదటి సంవత్సరం చదువుతున్న నేలకొండపల్లి మండలం రామచంద్రపురానికి చెందిన నిరుపేద విద్యార్థిని కేసా నవ్యకు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందించిన రూ.20వేల చెక్కు, జ్ఞాపిక ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్ పరిశపుల్లయ్యతో కలసి సంక్షేమ అధికారి గోపాల్‌రెడ్డి అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులు తమ ఉన్నత విద్యను మంచి లక్ష్యంతో, క్రమశిక్షణ తో పూర్తి చేసి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా, చేయూతగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మీరాజ్యం, బొగ్గారపుమధు, గొండేల మురళీకృష్ణ, కేశా సత్యనారాయణ, పగిడిపల్లి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ పార్కులో సంక్రాంతి సంబురాలు

పాల్గొన్న సీపీ సునీల్‌దత్, డీఎఫ్‌వో సిద్దార్థ విక్రమ్ సింగ్


అర్బన్ పార్కు సంక్రాంతి సంబురాల్లో పోలీసు కమిషనర్, జిల్లా అటవీశాఖ అధికారి

ఖమ్మం సంక్షేమ విభాగం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం అటవీ అర్బన్ పార్కులో సంక్రాంతి సంబురాలు ఘనంగా జరిగాయి. పార్కులో ప్రశాంత వాతావరణంలో అటవీశాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సెట్టింగ్‌లు ఏర్పాటు చేశారు. వెయ్యికి పైగా కుటుంబాలు అర్బన్ పార్కులో జరిగిన సంబురాల్లో పాల్గొన్నారు. కాగా పోలీసు కమిషనర్ సునీల్‌దత్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ విక్రమ్‌సింగ్ అర్బన్ పార్కులో నిర్వహించిన సంక్రాంతి సంబురాల్లో పాల్గొన్నారు. వారు పార్కుకు వచ్చిన వారితో మమేకమై మాట్లాడారు. సాదారణ ప్రజలతో సంక్రాంతి సంబురాలు జరుపుకున్నారు.

తిరుమలాయపాలెం, (ఆంధ్రజ్యోతి): తిరుమలాయపాలెం మండలంలోను సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


2005-06 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

ఎర్రుపాలెం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం-గోసవీడుకు చెందిన ప్రగతి పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం ఘనంగా జరిగింది. 2005-06 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు 18 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల ఆవరణంలో పూర్వ విద్యార్థులు కలిసి ఆత్మీయతను పంచుకున్నారు. గత స్మృతులను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా బ్యాచ్‌కు చెందిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికైన రామచంద్రారెడ్డిని సత్కరించారు.

'నర్సింహులగూడెం' ఎత్తిపోతలకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

సాగునీరు విడుదల చేసిన ఐబీ అధికారులు


చౌటపల్లి చెరువుకు నర్సింహులగూడెం ఎత్తిపోతల నీరు చేరుతున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కూసుమంచి, జనవరి 15(ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు నర్సింహులగూడెం ఎత్తిపోత ల పథకానికి మోక్షం లభించింది. ఈమేరకు అధికారులు స్పందించి పాడైపోయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయకట్టుకు సాగునీరు విడుదల చేశారు. గత ఏడాది సెప్టెంబరు 1న వచ్చిన పాలేరు వరదలకు నర్సింహులగూడెం ఎత్తిపోతల ఫేజ్-1, ఫేజ్-2 పథకాలు మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు నీటిలో మునిగి పాడైపోయాయి. అయితే ఐదునెలలు గడిచినా.. నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోలేదు. దీంతో ఆయకట్టు పరిధిలోని నర్సింహులగూడెం, పూర్యాటతండ, బోడితండ, చౌటపల్లి తదితర గ్రామాల్లో చెరువులకు నీరందక, భూగర్భజలాలు అడుగంటడంతో సాగు ప్రశ్నార్థకం అయింది. ఈక్రమంలో ఈనెల 12న 'ఆంధ్రజ్యోతి'లో ఎత్తిపోతలకు నిర్లక్ష్యపు జాడ్యం అనే కథనాన్ని ప్రచురించింది. దీంతో డీఈ రత్నకుమారి ఆధ్వర్యంలో ఫేజ్-1 పథకానికి భక్తరామదాసు ప్రాజెక్టు వద్ద ఉన్న అదనపు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకవచ్చి అమర్చారు. దీంతో మోటార్లు ఆన్‌చేయడంతో ఆయకట్టు పొలాలకు, చెరువులకు నీరందుతోంది. చెరువులకు నీరు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



వైరాలో పూజల్లో పాల్గొన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



సత్తుపల్లిలో గోపూజలో పాల్గొన్న భక్తులు



మధిరటౌన్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

ఘనంగా సంక్రాంతి వేడుకలు

వైరా, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగను పురష్కరించుకొని మండలంలోని గొల్లపూడి సమీపంలో ఉన్న శ్రీపులిగొండ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పూజలు చేశారు. కనుమ దినసందర్భంగా ఈ ఆలయంలో జరిగిన కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆతర్వాత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో కలిసి పూజలు చేశారు. నాయకులు షేక్.సైదా, సూరంపల్లి రామారావు, పొదిల హరినాథ్, పమ్మి అశోక్, పణితి శ్రీను, మేడూరి రామారావు, మిట్టపల్లి సతీష్, పల్లపు కొండలు, శీలం నాగిరెడ్డి, పెండ్యాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కనుమ పండుగ సందర్భంగా బుధవారం పెద్ద వంతెన వద్ద వేంచేసియున్న శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో గోపూజ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. పురాణాలు చెప్పినట్లుగా గోమాతను పూజిస్తే సకల దేవతలను ఆరాధించినట్లేనని ఆలయ అర్చకులు తేరాల సుబ్రహ్మణ్యశాస్త్రి అన్నారు.

మధిరటౌన్‌లో..

మధిరటౌన్, జనవరి17(ఆంధ్రజ్యోతి): మధిర బంజారా కాలనీ లో బంజారా కాలనీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా కాంగ్రెస్ నాయకుడు మల్లాది వాసు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లాది వాసు, పాటిబండ్ల సత్యంబాబు, మునుగోటి వెంకటేశ్వర్లు, రమణ నాయక్, బాబా పాల్గొన్నారు.





తల్లాడలో చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న మహిళలు



తల్లాడలో గంగిరెద్దుకు దానా తినిపిస్తున్న యువతీ



చింతకానిలో...

డిప్యూటీ సీఎం భట్టిని సన్మానించిన వైరా ఎమ్మెల్యే



భట్టి విక్రమార్కకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, నాయకులు

వైరా, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినం సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మంగళవారం మధిరలో మ ర్యాదపూర్వకంగా కలిశారు. తమ క్యాంపు కా ర్యాలయంలో భట్టి విక్రమార్కను ఎమ్మెల్యే కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పమ్మి అశోక్, పగడాల మంజుల, తాజుద్దీన్ పాల్గొన్నారు.

చింతకానిలో...

చింతకాని, జనవరి 15(ఆంధ్రజ్యోతి): ఇటీవల అనారోగ్యానికి గురైన నాగులవంచ గ్రామ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రాన్ని మంగళవారం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. అండగా ఉంటానని, ఎదైనా అత్యవసరమైతే తన వ్యక్తిగత సిబ్బందిని సహకరించాలని భరోసానిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, అంబటి వెంకటేశ్వర్లు, కిలారు మనోహర్‌బాబు, ముత్తిన్ని వెంకటేశ్వర్లు, నారగాని శ్రీనివాసరావు, అంబటి రాజేష్, వెచ్చ తేజ పాల్గొన్నారు.

ముదిగొండలో..

ముదిగొండ, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లాపురం, ముదిగొండ, వెంకటాపురం గ్రామాల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. వల్లాపురంలో సంక్రాంతి సందర్భంగా జరిగిన ముగ్గుల పోటీలను పరిశీలించి మహిళలతో మాట్లాడారు. ముదిగొండలో మాజీ జడ్పీటీసీ మందరపు నాగేశ్వరరావు నివాసంలో మండల ముఖ్యనాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు భట్టిని సన్మానించారు. అనంతరం భట్టికి పలు సమస్యలపై పలువురు వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం వెంకటాపురం గ్రామానికి చెందిన గుడిపూడి బుచ్చిరామయ్య ఇటీవల ప్రమాదానికి గురికాగా అతడిని పరామర్శించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ జడ్పీటీసీ మందరపు నాగేశ్వరరావు, నాయకులు కందిమళ్ల వీరబాబు, మల్లెల అజయ్, ఉసికల రమేష్, రవీందర్‌రెడ్డి, పళ్లపాటి కృష్ణ, నర్సింహారావు, అజ్గర్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో జ్యోతిదర్శనం

వైరా, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వైరాలోని శ్రీహరిహర సుత అయ్యప్ప ఆలయంలో మంగళవారం రాత్రి అయ్యప్పస్వామి జ్యోతి దర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ జ్యోతి దర్శనంలో పాల్గొని పూజలు చేశారు. దేవతా విగ్రహాలను మోసుకుంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

జైభీమ్ యూత్ రాష్ట్ర కార్యదర్శిగా జొన్నలగడ్డ



సత్తుపల్లిరూరల్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర కార్యదర్శిగా సత్తుపల్లికి చెందిన జొన్నలగడ్డ రాజు బుధవారం నియామకమయ్యారు. కొన్నేళ్లుగా జిల్లా అధ్యక్షుడిగా సేవలందిస్తున్న రాజు ప్రజలు, విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తున్నారు. అతని సేవలను గుర్తించిన రాష్ట్రసంఘం కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నడిమిదొడ్డి శ్రీనివాస్, కమిటీ సభ్యులకు రాజు ధన్యవాదాలు తెలిపారు.

గ్రామసభలు నిర్వహించాలి: డీపీవో



మాట్లాడుతున్న డీపీవో ఆశాలత

ముదిగొండ, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాల గురించి ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత సూచించారు. బుధవారం ముదిగొండ రైతువేదికలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులకు సంబంధించిన పథకాలు ఈనెల 26వతేదీ గణతంత్ర దినోత్సవం నాడు లబ్ధిదారులకు చేరేలా ఎంపిక ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈనెల 20నుంచి 24వతేదీలోగా ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల వివరాలను మండలపరిషత్ కార్యాలయానికి పంపించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునీతా ఎల్జిబెత్, మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మీ, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఇరిగేషన్ డీఈ రాంబాబు, ఏవో వేణు, ఎంపీవో కిషోర్, ఏపీవో రంగనాయకమ్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

‘గీత కార్మికుల సంక్షేమమే లక్ష్యం’



గీత కార్మికుడిని పరామర్శిస్తున్న కేసగాని రాజశేఖర్

బోనకల్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): గీత కార్మికుల సంక్షేమమే జాగృతి ఫౌండేషన్ లక్ష్యమని ఆ సంస్థ చైర్మన్ జాగృతి హాస్పిటల్స్ అధినేత, వైద్యుడు కేసగాని రాజశేఖర్ తెలిపారు. మండలంలోని మోటమర్రి గ్రామంలో ఇటీవల గాయపడిన గీత కార్మికుడు మందా తిరుపతిరావును బుధవారం ఆయన పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. తమ సంస్థ ద్వారా నిరుపేద గీత కార్మికుల కుటుంబాలకు చేయూత కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, అమరగాని వెంకన్న, దుర్గా ప్రసాద్, కుక్కల నాగేశ్వరరావు, శరత్, వాసు, నాగేశ్వరరావు, పుల్లారావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



వస్తువులు అందజేస్తున్న గౌసుద్దీన్

కారేపల్లి, జనవరి 15(ఆంధ్రజ్యోతి): సింగరేణి మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన నిరుపేద మైనార్టీ కుటుంబానికి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మాజీ వార్డు సభ్యుడు గౌసుద్దీన్ బుధవారం సాయం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన యాకుబ్‌పాషా తన కుమార్తె వివాహం నేపథ్యంలో పాషా పేదరికాన్ని చూసి ఇంట్లోకి అవసరమైన వస్తువులు, నగదు సహాయం అందజేశారు. పేదలకు సహాయం చేయలన్నదే తన లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సద్దాం హుస్సేన్, అబ్దుల్లా వాహిద్ వాహద్, పీరోజ్, సాంబ ముస్తాక్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సిరెడ్డిని గెలిపించాలని యూటీఎఫ్ ప్రచారం

బోనకల్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని బుధవారం బోనకల్, రావినూతల గ్రామాల్లో యూటీఎఫ్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఓటర్ల ఇంటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల కోసం పోరాడుతున్న నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, కోశాధికారి వల్లంకొండ రాంబాబు, లవకుశ, బాణోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

‘సంక్షేమ పథకాల సర్వేను పారదర్శకంగా చేపట్టాలి’

బోనకల్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికలను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి కడారు విజయ భాస్కరరెడ్డి, తహసీల్దార్ పున్నమ్ చందర్, ఎంపీడీవో ఆర్. రమాదేవిలు సూచించారు. బోనకల్ రైతు వేదికలో బుధవారం ఈజీఎస్, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీవో వి.వి శాస్త్రి, ఏవో వినయ్ కుమార్, ఈజీఎస్ ఏపీవో కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



తల్లాడలో మాట్లాడుతున్న అధికారులు

తల్లాడలో...

తల్లాడ, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాల క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియను పారదర్శకంగా చేయాలని ఎంపీడీవో ఎం.చంద్రమౌళి, తహసీల్దార్ ఏ.వనజ సూచించారు. బుధవారం తల్లాడ రైతువేదికలో ప్రభుత్వ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీవో కొండపల్లి శ్రీదేవి, ఏవో ఎండీ.తాజుద్దీన్, ఏపీవో కోటయ్య పాల్గొన్నారు.



వైరాలో మాట్లాడుతున్న ఎంపీడీవో సరస్వతీ

వైరాలో...

వైరా, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఈనెల 26నుంచి అమలుచేయనున్న నాలుగు పథకాలపై బుధవారం వైరాలో సమీక్ష అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి కస్తాల సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేవీ.శ్రీనివాసరావు, ఎంపీడీవో సరస్వతీ, ఏవో మయాన్ మంజూఖాన్, మునిసిపల్ కమిషనర్ వేణు, ఎంపీవో జ్యోత్స్నదేవి, ఈజీఎస్ ఏపీవో అనురాధ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఎర్రుపాలెంలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఎర్రుపాలెంలో, జనవరి 15(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం- గోసవీడుకు చెందిన ప్రగతి పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం ఘనంగా జరిగింది. 2005-06 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల ఆవరణంలో పూర్వ విద్యార్థులు కలిసి ఆత్మీయతను పంచుకున్నారు. గత స్మృతులను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా బ్యాచ్‌కు చెందిన రాష్ట్ర యూత్ కాంగ్రె స్ కార్యదర్శిగా ఎన్నికైన యరమల రామచంద్రారెడ్డిని శాలువాలతో సత్కరించారు.

కల్లూరులో..

కల్లూరు, జనవరి 15 (ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని చిన్నకోరుకొండి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1999 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శేషు, సత్యనారాయణ, రాజు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని చంద్రుపట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం 1992-96 సంత్సరంలో 6 నుంచి పదవతరగతి చదివిన నాటి విద్యార్థులు ఆత్మీయ కలయికగా సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి గురువులు కామేశ్వరరావు, శంకర్‌రావు, శేషగిరిరావుదంపతులు, అచ్చరావు దంపతలను పూర్వ విద్యార్థులు శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలకు స్థలం ఇచ్చిన నాటి దాత వల్లపునేని భద్రయ్యను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా నాటి పూర్వ విద్యార్థులు కె రామారావు, ఆర్. పుల్లారావు, టి. రాంబాబు, రామారావు, జయరాజు, తూము జ్యోతిలు తదితరులున్నారు.



చిన్నకోరుకోండిలో...



చంద్రుపట్లలో ...

సామూహిక రైతు దీక్ష



గొల్లెనపాడులో దీక్ష చేస్తున్న రైతులు

వైరా, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో రైతుల సమస్యలపై గత 50రోజుల నుంచి నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న రైతునేత జగ్జీత్‌సింగ్ దలైవాల్‌కు సంఘీభావంగా మంగళవారం మండలంలోని గొల్లెనపాడు గ్రామంలో రైతులు సామూహిక దీక్ష చేశారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నాయకులు కిలారు శ్రీనివాసరావు, అమరనేని వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, ఆళ్ల శ్రీనివాసరావు, చంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ఎర్రుపాలెం జనవరి 15 (ఆంధ్రజ్యోతి): తీసుకున్న నగదును వడ్డీతో చెల్లించినా కొందరు తన అప్పులపై ప్రచారం చేస్తున్నారని మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మండలంలోని నర్సింహాపురంలో చోటు చేసుకుంది. జీఆర్పీ ఎస్‌ఐ భాస్కరరావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన గంతాల అప్పారావు(32) మంగళవారం పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు గతంలో నర్సింహాపురం గ్రామానికి చెందిన శీలం శ్రీనివాసరెడ్డి దగ్గర కొంత నగదును అప్పుగా తీసుకున్నాడు. ఆ అప్పును వడ్డీతో కలిపి తిరిగి చెల్లించాడు. కానీ ఇంకా తనకు కొంత నగదు చెల్లించాలని వత్తిడితెచ్చాడు. ఇదిలా ఉండగా అదే గ్రామానికి చెందిన యరమల శ్రీనివాసరెడ్డి, యరమల జనార్ధన్‌రెడ్డిలు తన అప్పులపై ప్రచారం చేస్తున్నారని మనస్థాపం చెంది ఎర్రుపాలెం రైల్వేస్టేషన్‌కు వచ్చి రైల్వేప్లాట్‌ఫామ్‌పై క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన స్థానికులు ప్రథమ చికిత్స కోసం దగ్గరలో ఉన్న క్లీనిక్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అప్పారావు బుధవారం మృతి చెందాడు. మృతుడి భార్య అశ్విని ఫిర్యాదు మేరకు జీఆర్పీ పోలీసులు మృతుడి మరణానికి కారణమైన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.



బహుమతులు అందజేస్తున్న గుమ్మడి నర్సయ్య

యువత క్రీడల్లో పోటీతత్వంతో గెలవాలి

▸▸ ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

కారేపల్లి, జనవరి 15(ఆంధ్రజ్యోతి) గ్రామీణ ప్రాంతాల్లోని యువత వివిధ క్రీడల్లో పోటీతత్వం పడి విజయం సాధించాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం కారేపల్లి మండల పరిధిలోని టేకులగూడెంలో పీవైఎల్ పీవోడబ్ల్యూ, పీడీఎస్ యూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పలు క్రీడలు నిర్వహించగా, పోటీల్లో గెలిచిన విజేతలకు గుమ్మడి నర్సయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ శిరోమణి, ఝాన్సీ, రాకేష్, పాల్గొన్నారు.

కాకర్లపల్లిలో టీడీపీ కార్యాలయం ప్రారంభం

సత్తుపల్లిరూరల్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ నూతన కార్యాలయాన్ని మంగళవారం పలువురు నాయకులు ప్రారంభించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కిందిస్థాయి నుంచి బలోపేతమవుతూ అన్ని స్థానాల్లో బరిలో నిలవనుందని సీనియర్ నాయకురాలు పోట్రు సరస్వతి అన్నారు. కార్యక్రమంలో పోట్రు వెంకట రామారావు, మల్లెంపల్లి సత్యనారాయణ, దొడ్డా సత్యనారాయణ, బేతిని బాబు, ముప్పిడి శ్యామ్, కంచర్ల నరసింహారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత

చింతకాని, జనవరి 15(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన నిరుపేద శెట్టిపోగు ఏసు గతకొంత కాలంగా అనారోగ్యం బారిన పడి కుటుంబం గడవడం కష్టం కావడంతో అదే గ్రామానికి చెందిన యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆకలి అందరిదీ గ్రూప్ ఆధ్వర్యంలో మూడు నెలలకు సరిపోను నిత్యావసరాలను గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీ కొన్న లారీ

▸▸ నలుగురికి గాయాలు

కారేపల్లి, జనవరి 15(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సును లారీ ఢీ కొట్టడడంతో నలుగురికి స్వల్పగాయాలైన సంఘటన బుధవారం కారేపల్లి క్రాస్ రోడ్డులో జరిగింది. ఖమ్మం నుంచి ఇల్లెందు వస్తున్న లారీ, కారేపల్లి మండలం, కారేపల్లి క్రాస్ వద్ద ఓ వృద్ధురాలిని తప్పించబోయి ఇల్లెందు నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొంది. దీంతో బస్సులో ఉన్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి.

గ్రామీణ క్రీడలను కాపాడాలి: ఎస్‌ఐ నాగుల్‌మీరా

చింతకాని, జనవరి 15(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఎస్‌ఐ నాగుల్‌మీరా బుధవారం ప్రారంభించారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ పోటీలను నిర్వహిస్తున్న గ్రామ యువతను ఆయన అభినందించారు. గ్రామీణ క్రీడలను కాపాడాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబటి వెంకటేశ్వర్లు, ఇమ్మడి కాశయ్య, యల్లంపల్లి సతీష్‌బాబు, ఆలశ్యం రవి, కొండా గోపి తదితరులు పాల్గొన్నారు.